# పత్రికా ప్రకటన

తేది.11.09.2017.

## పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గేదెలు దొంగిలించిన ఐదుగురు నిందితులు మరియు ఒక బాల నేరస్తుని అరెస్టు

### వారి వద్దనుండి సుమారు రూ.1 లక్ష విలువ చేసే 3 గేదెలు స్వాధీనం

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.11.09.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కబేళా సెంటర్ వద్ద అనుమానంగా మూడు గేదెలను తోలుకుని పోతున్న ఆరుగురు నిందుతులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ఆరుగురు నిందితులు పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో, కానూరు, యనమలకుదురు ఏరియాలో మూడు గేదెలను ది.03.08.2017వ తేదిన ఒక గేదెను, ది.25.08.2017వ తేదిన ఒక గేదెను మరియు అదేనెలలో మరో ఒక గేదెను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ఐదుగురు నిందితునలను అరెస్ట్ చేసి, ఒక బాలనేరస్తుడిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.1 లక్ష విలువ చేసే మూడు గేదెలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో విజయవాడ, పప్పులమిల్లు సెంటర్, కరేపాకు తోటకు చెందిన 1) మల్లిపెద్ది యశ్వంత్ అలియాస్ రాజా (26 సం॥), 2) అబ్దుల్ హబీబ్ (20 సం॥), 3) షేక్ ఖాన్ బాషా అలియాస్ అమీర్ (19 స॥), 4) షేక్ దిల్షద్ బాషా (21 సం॥), 5) గుడిమెళ్ళ మహేష్ బాబు అలియాస్ మహేష్ (19 సం॥) మరియు (15 సం॥)ల జువనైల్ వీరు అందరూ స్నేహితులు వీరు వివిద రకాల కూలిపనులు చేసుకుంటారు వీరిలో మల్లిపెద్ది యశ్వంత్ అలియాస్ రాజా డైరిఫామ్ నడుపుతాడు, వీరు అందరు జల్సాలకు అలవాటు పడి తేలికగా డబ్బులు సంపాదించాలని తద్వారా మంచి జాతిగల గేదెలను దొంగిలించి అమ్మితే డబ్బులు ఎక్కువ సంపాదించవచ్చని ఉద్దేశ్యంతో అనుకున్నదే తడవుగా వీరు ఆరుగురు కలసి అగష్టు నెలలో కానూరులో-1, యనమలకుదురులో-2 గేదెలను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి, వారి వద్దనుండి రూ.1 లక్ష విలువ చేసే మూడు గేదెలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.11.09.2017న సి.సి.యస్. పోలీస్‌వారికి అందిన సమాచారం మేరకు విజయవాడ, భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కబేళా సెంటర్ వద్ద అనుమానంగా మూడు గేదెలను తోలుకుని పోతున్న 1) మల్లిపెద్ది యశ్వంత్ అలియాస్ రాజా (26 సం॥), 2) అబ్దుల్ హబీబ్ (20 సం॥), 3) షేక్ ఖాన్ బాషా అలియాస్ అమీర్ (19 స॥), 4) షేక్ దిల్షద్ బాషా (21 సం॥), 5) గుడిమెళ్ళ మహేష్ బాబు అలియాస్ మహేష్ (19 సం॥) అరెస్టు చేసి మరియు (15 సం॥)ల జువనైల్‌ను అదుపులోనికి తీసుకుని వారి వద్దనుండి రూ.1 లక్ష విలువ చేసే మూడు గేదెలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --